క్లుప్తంగా

అమ్మ మాట - అంగన్‌వాడీ బాట



ఝాన్సీలింగాపూర్ అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ స్వరూప తదితరులు

రామాయంపేట(మెదక్): మండల పరిధిలోని ఝాన్సీ లింగాపూర్ 1-2 అంగన్‌వాడీ కేంద్రాలలో గురువారం సీడీపీఓ స్వరూప రాణి ఆధ్వర్యంలో అమ్మ మాట -అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఝాన్సీలింగాపూర్‌లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లలకు ఎన్నో వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. సెంటర్లలో పిల్లలు అమ్మ ఒడిలా అందరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ భారతి, అంగన్‌వాడీ టీచర్లు సునీత, నాగమణి, ఆశా వర్కర్లు పుష్పలత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని పాఠశాలకు షోకాజ్

రేగోడ్(మెదక్): మండలంలోని టి.లింగంపల్లిలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన డాన్‌బాస్కో పాఠశాలకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు ఎంఈఓ గురునాథ్ తెలిపారు. మూడు రోజుల్లోగా పాఠశాల ఏర్పాటుకు సంబంధించిన అనుమతి పత్రాలను ఎంఈఓ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. లేకపోతే పాఠశాలను మూసేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, ప్రభుత్వ బడుల్లోనే తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో గజ్వాడ కాంప్లెక్స్ హెచ్‌ఎం ప్రేమ్ ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

రేగోడ్(మెదక్): మండల కేంద్రమైన రేగోడ్‌లోని కేజీబీవీ, కేజీబీవీ జూనియర్ కళాశాలలో ఖాళీలను భర్తీ చేసేందుకు అర్హులైన అధ్యాపకుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కేజీబీవీ ప్రిన్సిపాల్ స్వయంప్రభ చెప్పారు. పీజీ సీఆర్‌టీగా సబ్జెక్టును బోధించేందుకు గాను విద్యార్హతలు పోస్ట్ గ్రాడ్యుయేట్, బీఈడీ సర్టిఫికెట్స్‌తో పాటు అనుభవం కలిగిన మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్ పోస్టులకు ఈనెల 18వ తేదీ సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

బీజేపీ మండల కమిటీ నియామకం



కమిటీ సభ్యులతో అధ్యక్షుడు పోచయ్య

తూప్రాన్: బీజేపీ మండల నూతన కమిటీని ఆ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు పిట్ల పోచయ్య గురువారం ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా సీత, శేఖర్ నాయక్, ఉప్పరి నర్సింలు, నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్, అంబటి మహేష్, కార్యదర్శులుగా నాగరాణి, సతీష్, రాందాస్, చుక్క రాము, శేఖర్ నియామకమయ్యారు.

బోనం ఎత్తిన ఎమ్మెల్యే



బోనం ఎత్తిన ఎమ్మెల్యే రోహిత్

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట జెడ్పీపాఠశాలలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చేతుల మీదుగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ పుష్పవేణి, హెచ్‌ఎం దీప్లారాథోడ్, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి తదితరులు ఉన్నారు. బోనమెత్తిన ఎమ్మెల్యే మండల పరిధిలోని మిర్జాపల్లిలో నల్లపోచమ్మతల్లి ఉత్సవాలలో ఎమ్మెల్యే రోహిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బోనం ఎత్తుకుని అమ్మవారికి సమర్పించారు.

దాడికి పాల్పడిన వారిపై కేసు

శివ్వంపేట(నర్సాపూర్): దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్‌ఐ సాయిలు తెలిపారు. మండల పరిధి కొత్తపేటలోని పలు ఇటుక బట్టీకి నర్సాపూర్ మండలం తుజాల్‌పూర్ గ్రామ పరిధిలోని దామెర చెరువులో నుంచి రాత్రి సమయంలో అక్రమంగా మట్టి తరలిస్తుండగా ఇరిగేషన్ అధికారుల ఆదేశాల మేరకు వెళ్లిన లస్కర్లపై దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. దాడిపై ఏఈ మణిభూషణ్ గురువారం చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

మొదటి రోజే తెరుచుకోని బడి

- కొన్ని నెలల పాటు తాళం
- పట్టించుకోని అధికారులు
- చదువుకు దూరమవుతున్న గిరిజన విద్యార్థులు

రేగోడ్(మెదక్): పాఠశాలలు పునఃప్రారంభమైనా ఆ బడికి పట్టిన గ్రహణం మాత్రం వీడటం లేదు. గతేడాది కొన్ని నెలల పాటు బడికి తాళం పడినా.. ఎవరూ పట్టించుకోలేదు. రేగోడ్ మండలం రంజానాయక్ తండాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న ఒకేఒక ఉపాధ్యాయురాలు డిప్యుటేషన్‌పై వెళ్లింది. గత సంవత్సరంలో నెలల తరబడి పాఠశాల మూతపడింది. మండలంలోని ఆయా గ్రామాల్లో పాఠశాలలు మళ్లీ తెరుచుకున్నాయి. కానీ.. రంజానాయక్ తండాలో మాత్రం పరిస్థితిలో మార్పులేదు. మొదటి రోజే బడికి తాళం పడితే.. మా పిల్లలకు చదువులు ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. గిరిజన పిల్లలంటే ఎందుకు అంత నిర్లక్ష్యమని మండిపడుతున్నారు. కలెక్టర్ గారూ.. మా బడిని తెరిపించరూ అని తండావాసులు కోరుతున్నారు.



విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న దృశ్యం



రంజానాయక్ తండాలో తెరుచుకోని పాఠశాల

యూనిఫామ్స్ అందజేత

కౌల్దారం(నర్సాపూర్): మొదటి రోజు పాఠశాలలకు విద్యార్థులు అంతంతగానే హాజరయ్యారు. నూతన విద్యా సంవత్సరానికి విద్యార్థులను ఆకర్షించే విధంగా పాఠశాలలు అందంగా తీర్చిదిద్దాలన్న అధికారుల ఆదేశాలు కౌల్దారం మండల వ్యాప్తంగా ఏ పాఠశాలలను ప్రత్యేకంగా కనిపించలేదు. మామూలుగా మామిడి తోరణాలు అక్కడక్కడ కట్టారు. సీతారాం తండాలో, రంగంపేట ఉన్నత పాఠశాలలో యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.

> **టీచర్ లేక బడికి తాళం**
>
> రంజానాయక్ తండాలోని పాఠశాలలో ఉపాధ్యాయురాలు డిప్యుటేషన్‌పై వెళ్లడంతో బడికి తాళం పడింది. గురువారం టీచర్ రాక పాఠశాల తెరుచుకోలేదని చెప్పారు. సమస్యను పరిష్కరించేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని చెప్పారు.
>
> – గురునాథ్, ఎంఈఓ

ట్రాక్టర్ల నిర్వహణకు నిధుల కరువు

ఎంపీడీఓకు తాళాల అప్పగింత

చేగుంట(తూప్రాన్): గ్రామ పంచాయతీల్లో నిధులు లేక.. నిర్వహణ భారంతో ట్రాక్టర్లను అధికారులకు అప్పగించాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలోని పలు పంచాయతీలకు 25 ట్రాక్టర్లు ఉండగా.. చెత్త తరలింపు, వీధుల్లో మట్టిపనులు, పంచాయతీ కార్యాలయం తరఫున నిర్వహించే పనుల కోసం ఉపయోగించుకునే వారు. కేవలం డీజిల్ కోసం నెలనెలా చిన్న గ్రామాల్లో 12 నుంచి రూ.15 వేలు, పెద్ద పంచాయతీలకు రూ.20 వేలకు పైగా ఖర్చు చేయాల్సి వచ్చేది. కొన్ని నెలలుగా గ్రామ పంచాయతీల్లో నిధుల కొరత ఏర్పడగా పంచాయతీ కార్యదర్శులకు ట్రాక్టర్ల నిర్వహణ వ్యయం భారంగా మారింది. దీంతో బుధవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ట్రాక్టర్లతో పనులను చేయలేమని ఎంపీడీఓకు ట్రాక్టర్ల తాళాలను అప్పగించారు. ఇప్పటికే వీధి దీపాల ఏర్పాటు, వీధుల శుభ్రత, మంచినీటి శుద్ధీకరణ కోసం ఒక్కోసారి



వడియారంలో నిరుపయోగంగా ట్రాక్టర్

పంచాయతీ కార్యదర్శులు సొంత డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. అభివృద్ధి పనుల కోసం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు ఉన్నతాధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో పనులను చేయించలేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం వానాకాలం సీజన్‌లో మట్టి పనులు, చెత్తతరలింపు, పారిశుద్ధ్య కార్యక్రమాలకు గ్రామ పంచాయతీల్లో ట్రాక్టర్ల అవసరం ఖచ్చితంగా ఉన్నందున ఉన్నతాధికారులు స్పందించి ట్రాక్టర్ల నిర్వహణకు నిధులను అందించాలని ఆయా గ్రామాల కార్యదర్శులు కోరుతున్నారు.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య



విద్యార్థులకు పూలు ఇచ్చి స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు

ఎంఈఓ విఠల్

చిలప్‌చెడ్(నర్సాపూర్): పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో గురువారం మండల పరిధిలోని సోమక్కపేట్ ఉన్నత పాఠశాలలో కొత్తగా జాయిన్ అయిన విద్యార్థులకు, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎంఈఓ విఠల్ మాట్లాడుతూ.. పాఠశాల ప్రారంభం రోజు నూతన ఉత్సాహం ఉంటుందన్నారు. ప్రభుత్వ బడులలో ఉచిత పుస్తకాలు, యూనిఫామ్స్, భోజనంతో పాటు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. పాఠశాలలు ప్రారంభం అయిన మొదటి రోజే విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్ సైతం అందజేశామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే మెరుగైన విద్య



నిజాంపేటలో యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాల పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు



నర్సాపూర్‌లో విద్యార్థులకు దుస్తులు, పాఠ్య పుస్తకాలు అందచేస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

- మండల విద్యాధికారులు
- యూనిఫామ్, పాఠ్యపుస్తకాల పంపిణీ

నర్సాపూర్: ప్రైవేట్ కన్నా ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని ఎంఈఓ తారాసింగ్ చెప్పారు. గురువారం పాఠశాలల పునః ప్రారంభాన్ని పురస్కరించుకుని స్థానిక పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఆయన పాఠ్య పుస్తకాలు, దుస్తులు అందచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కల్గిన ఉపాధ్యాయులు ఉంటారని, ప్రైవేటు కన్నా మెరుగైన విద్య బోధిస్తారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని ఆయన కోరారు.

శివ్వంపేటలో..

శివ్వంపేట(నర్సాపూర్): తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ఎంఈఓ బుచ్చనాయక్ కోరారు. గురువారం పాఠ్య, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించి అధిక ఫీజులు కట్టి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు.

నిజాంపేటలో..

నిజాంపేట(మెదక్): నిజాంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మహేందర్, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, రమేష్, శ్రీనివాస చారి, ప్రవీణ్ కుమార్, వెంకటస్వామి, దేవయ్య, సుచరిత రాణి, వందన, రోజా పాల్గొన్నారు.

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట(మెదక్): విద్యార్థులకు గురువారం యూనిఫామ్స్ పాఠ్యపుస్తకాలను ఎంఈఓ వెంకటేశం అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు విఠల్, విజయ్‌కుమార్, హెచ్‌ఎం సత్య కుమార్, ఉపాధ్యాయులు సిద్దిరాములు, సిబ్బంది సంపత్‌రెడ్డి, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

వెల్దుర్తిలో..

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్‌ను ఎంఈఓ యాదగిరి అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సాంబయ్య పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నర్సాపూర్ రూరల్: అతిథి తెలుగు పండిత్ పోస్టుకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులైన అభ్యర్థులను ఆహ్వానిస్తున్నట్లు జక్కపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫర్హాన కోరారు. తెలుగు పండిత్ ఎంఏ బీఈడీ పూర్తి చేసి, బోధనలో అనుభవమున్న వారు 8వ తరగతి నుంచి ఇంటర్ సెకండియర్ వరకు బోధించేందుకు అర్హులైన అభ్యర్థులు ఈ 15 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కేజీబీవీలో..

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని చిట్కుల్ శివారులో గల కేజీబీవీలో ఇంటర్మీడియెట్ బైపీసీ గ్రూపు సబ్జెక్టులను బోధించేందుకు అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ ప్రత్యేకాధికారి అంజలి కోరారు. ఈసారి తమ విద్యాలయానికి బైపీసీ మంజూరైందన్నారు. విద్యార్థులకు ఆంగ్లం, తెలుగుతో పాటు, భౌతిక, రసాయన, జీవశాస్త్రాలు బోధించేందుకు, సంబంధిత సబ్జెక్టులో పీజీలో 50 శాతం మార్కులతో పాటు, బీఈడీ పూర్తయిన ఆసక్తి గల మహిళలు, ఈ నెల 15 వరకు విద్యార్హత పత్రాలతో తనను సంప్రదించాలని కోరారు. అలాగే.. చిట్కుల్ కేజీబీవీలో బైపీసీ మొదటి సంవత్సరంలో 40 సీట్లకు గాను మరో 20 సీట్లు మిగిలి ఉన్నా యని, ఆసక్తి ఉన్న అమ్మాయిలు 10వ తరగతి సర్టిఫికెట్లతో పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

చెత్త సేకరణ ఎలా..?

- ట్రాక్టర్లు లేక ఇబ్బందులు
- పారిశుద్ధ్య కార్మికుల పాట్లు

శివ్వంపేట(నర్సాపూర్): గ్రామాల్లో చెత్తను ఎలా సేకరించేందుకు పంచాయతీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. నిర్వహణ నిధులు ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో చెత్త సేకరణకు సంబంధించిన ట్రాక్టర్ల తాళాలు కార్యదర్శులు బుధవారం ఎంపీడీఓకు అప్పగించారు. గురువారం ట్రాక్టర్లు రాకపోవడంతో చెత్త సేకరణ నిలిచిపోయింది. దీంతో పారిశుద్ధ్యలోపం ఏర్పడుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి చెత్త సేకరణ సవ్యంగా జరిగేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. శివ్వంపేట మార్కెట్ వద్ద సేకరించిన చెత్తను పంచాయతీ కార్మికులు సంచుల్లో నింపి ఓ చోట నిల్వ ఉంచారు. రెండు నెలలకు సంబంధించి తమ వేతనాలు అందలేదని శివ్వంపేట పంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.



చెత్తను సంచుల్లో నింపుతున్న కార్మికులు

ఉపాధ్యాయులు ఫుల్.. విద్యార్థులు నిల్



ప్రార్థన చేస్తున్న ఉపాధ్యాయులు



విద్యార్థులను తీసుకొస్తున్న పాఠశాల సిబ్బంది

కౌడిపల్లి(నర్సాపూర్): పాఠశాల ప్రారంభమైన మొదటి రోజు ప్రార్థన సమయానికి ఉపాధ్యాయులు ఫుల్‌గా హాజరుకాగా, విద్యార్థులు ఒక్కరు కూడా లేరు. ఈ సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లి ఉన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. వేసవి సెలవుల అనంతరం గురువారం పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. కాగా కౌడిపల్లి ఉన్నత పాఠశాలలో 450మంది విద్యార్థులు, 14 మంది ఉపాధ్యాయులు ఉదయం ప్రార్థన సమయం వరకు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు హాజరయ్యారు. అయితే.. విద్యార్థులు ఒక్కరు కూడా రాలేదు. పాఠశాల సిబ్బంది కొందరు విద్యార్థులకు తీసుకొచ్చారు. అలాగే.. బాలికల ఉన్నత పాఠశాలలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. గంట సేపటి తరువాత కొందరు విద్యార్థులు పాఠశాలకు వచ్చా రు. వేసవి సెలవుల అనంతరం విద్యార్థులు పాఠశాలకు రావడానికి అనసక్తి చూపారు. కౌడిపల్లిలో హాస్టల్ విద్యార్థులు ఎక్కు వగా ఉంటారని, దీంతో సోమ వారం వరకు విద్యార్థులు తక్కువగానే హాజరు అవుతారని హెచ్‌ఎంలు పద్మజ, సాజిద్ అలీ తెలిపారు.

‘ఇందిరమ్మ’ మంజూరు పత్రాల అందజేత

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి మండలానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మొదటి విడతలో 289 ఇళ్లు మంజూరయ్యాయి. మండలంలోని శెట్టిపల్లి, రామాయిపల్లి, బండపోసాన్‌పల్లి, మానెపల్లి, ఏదులపల్లి, ఆరెగూడెం, మంగళపర్తి, భస్వాపూర్, ఉప్పులింగాపూర్ గ్రామాల్లో మొత్తం కలిపి 120 మంది లబ్ధిదారులకు గురువారం ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేశ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, శేఖర్, రవితేజ, శ్రీశైలం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కౌడిపల్లి మండలంలో..

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాయిలాపూర్, వెల్మకన్న కొట్టాల, ముత్రాజ్‌పల్లి తదితర గ్రామాలలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు సలీం, ప్రవీణ్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్‌లు లక్ష్మణ్, వెంకటేశం, శ్రీనివాస్‌గౌడ్, పోచాగౌడ్, రాంలు, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

చేగుంటలో..

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రమైన చేగుంటకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు గురువారం అందజేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు నవీన్, పంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కౌల్దారంలో..

కౌల్దారం(నర్సాపూర్): మండలంలోని కిష్టాపూర్, చిన్నఘనాపూర్ గ్రామంల్లో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను కాంగ్రెస్ నేతలు అందజేశారు. కిష్టాపూర్‌లో పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్, చిన్న ఘనాపూర్‌లో గ్రామ పార్టీ అధ్యక్షుడు అశోక్ అందజేశారు.

చిలప్‌చెడ్‌లో..

చిలప్‌చెడ్(నర్సాపూర్): అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు ప్రారంభించాలని ఫైజాబాద్ గ్రామ ప్రత్యేకాధికారి హరీశ్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన పంచాయతీ కార్యదర్శి నాగరాజుతో కలసి మండల పరిధిలోని ఫైజాబాద్‌లో పలువురికి ఇందిరమ్మ ఇంటి పత్రాలను అందజేశారు.



మానెపల్లిలో మంజూరు పత్రాలతో లబ్ధిదారులు



చిలప్‌చెడ్: ఇంటి మంజూరు పత్రాలు అందిస్తున్న హరీశ్‌రెడ్డి



చేగుంట: ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు

చేగుంటలో..

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రమైన చేగుంటకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు గురువారం అందజేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు నవీన్, పంచాయతీ కార్యదర్శి నరేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సర్వీసు రోడ్లను ఆక్రమిస్తే చర్యలు

నేషనల్ హైవే పీడీ శ్రీనివాస్‌రావు

తూప్రాన్: జాతీయ రహదారికి ఇరువైపు సర్వీస్ రోడ్డును ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని నేషనల్ హైవే పీడీ శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. ‘సాక్షి దినపత్రికలో మే 29న జాతీయ రహదారి సర్వీసు రోడ్డు కబ్జా’అనే కథనం ప్రచురితం అయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గురువారం తూప్రాన్ పట్టణ బైపాస్ మార్గంలో దాబాల వద్ద రహదారికి ఆనుకొని ఏర్పాటు చేసిన దాబా హోటళ్లు, రియల్ వ్యాపారుల ఆక్రమాలు, సర్వీస్‌రోడ్డులో అపరిశుభ్రమైన చెత్తాచెదారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆక్రమణలకు పాల్పడిన వారికి వెంటనే నోటీసులు జారీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



కబ్జా చేసిన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎన్‌హెచ్‌ఎఐ పీడీ శ్రీనివాస్‌రావు

నూతన భవనంలోకి పాఠశాల



విద్యార్థులతో ఉపాధ్యాయులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కూకుట్లపల్లిలో ఎట్టకేలకు నూతన భవనంలోని పాఠశాలను మార్చారు. గ్రామంలోని పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో ఇబ్బందులు పడ్డారు. దశాబ్దం క్రితం గ్రామ సమీపంలో చెరువుకట్ట వద్ద నూతన భవనాన్ని నిర్మించారు. కాగా ప్రహరీ, టాయిలెట్స్ ఇతర సౌకర్యాలు లేకపోవడంతో వినియోగంలోనికి తీసుకురాలేదు. ఇటీవల ప్రహరీగోడ పూర్తికావడంతో నూతన భవనంలోనికి పాఠశాలను మార్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, నాయకులు ఎక్బాల్, బాగయ్య, కొండల్, మొగులయ్య, సత్తయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ నాగరాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ మొక్కలను సిద్ధంగా ఉంచాలి

పెద్దశంకరంపేట(మెదక్): త్వరలో ప్రారంభం కానున్న వనమహోత్సవ కార్యక్రమానికి మొక్కలను సిద్ధం చేయాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ షాకిర్ అలీ గ్రామకార్యదర్శులకు, ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటేందుకు గుంతలు తవ్వడం పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ సంతోష్‌కుమార్, ఈసీ నవాజుద్దీన్ తదితరులున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయంలో ఖాళీగా ఉన్న నైట్ వాచ్‌మెన్ పోస్టుకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ విజయ తెలిపారు. ఈ పోస్టుకు ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన వారు దరఖాస్తును ఈ నెల 16లోగా కస్తూర్బాలో అందించాలని కోరారు.

◆ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

శివ్వంపేట(నర్సాపూర్): ఈ నెల 31న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరి కోరారు. గురువారం ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం శివ్వంపేటలో నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి విజయకుమార్, నాయకులు మురళి, లక్ష్మణ్, లింగం, ప్రవీణ్, కుమార్‌పాల్గొన్నారు.

◆ నిజాంపేటలో భూభారతి సదస్సు

నిజాంపేట(మెదక్): నిజాంపేటలో భూ భారతి సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో 119 దరఖాస్తులు, మండల వ్యాప్తంగా 903 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రమ్యశ్రీ, ఆర్ఐలు ఇమ్మాద్, ప్రీతి, కార్యదర్శి నర్సింలు పాల్గొన్నారు.

◆ మహిళా అధ్యక్షురాలికి సన్మానం

శివ్వంపేట(నర్సాపూర్): నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా నియమితులైన శివ్వంపేట మాజీ జెడ్పీటీసీ కమలను గురువారం పలువురు కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిరుపతి రాథోడ్, నాయకులు రమేష్, మాన్సింగ్ పాల్గొన్నారు.

◆ సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు మేలు

నర్సాపూర్: సీఎం రిలీఫ్ ఫండ్ పథకంతో పేదలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే సునీతారెడ్డి చెప్పారు. గురువారం నర్సాపూర్, శివ్వంపేట, కౌల్దారం మండలాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు చెక్కులు, ఎల్‌ఓసీలు అందజేశారు. ఆమె వెంట పలువురు బీఆర్‌ఎస్ నాయకులున్నారు.